## ఘనంగా వేలాల గట్టుమల్లన్న 11వ గిరి ప్రదక్షిణ





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు, 19:**
జైపూర్ మండలం వేలాల గ్రామంలోని గట్టుమల్లన్న ఆలయంలో మంగళవారం 11వ గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. చెన్నూర్ నియోజకవర్గం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి దర్శించుకున్నారు.
గట్టుమల్లన్న స్వామి భక్తునిగా ప్రసిద్ధి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ గారి ఆదేశానుసారం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహించబడింది. స్వామిపై ఉన్న ఆయన అపార భక్తి కారణంగానే ఆలయ గుట్టపైకి రోడ్డు సౌకర్యం కల్పించబడిన విషయాన్ని భక్తులు గుర్తు చేసుకున్నారు.
ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.
అన్నప్రసాద దాతలు:
తౌటం మల్లమ్మ, రాయమల్లు
తోట సత్యనారాయణ
ఆర్నె సమ్మయ్య, బోయిని నాగరాజు. కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గం నాయకులు రాజారమేష్, జైపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు, 19:**
యూరియా అక్రమ రవాణా చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఆయన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి కోటపల్లి మండలం రాపనపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పకడ్బందీగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ చెక్ పోస్ట్ వద్ద రెండు రోజుల కిందట యూరియా అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించినట్లు వెల్లడించారు. ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతులకు యూరియా అందించే కేంద్రాల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినటు చెప్పారు.
యూరియా, ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే ఖచ్చితంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేశంపేటలో చర్ల మైసమ్మ బోనాల సంబరాలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 19):**
కేశంపేట్ గ్రామంలో ఘనంగా చర్ల మైసమ్మ బోనాల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తల్లి మైసమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా డప్పుల మోగింపు, పోతురాజుల సందడి మధ్య ఎమ్మెల్యే భక్తుల అభిలాష మేరకు ఉత్సాహంగా అడుగులు వేస్తూ నృత్యం చేసి అందరిని అలరించారు. ప్రజలతో కలసి చిందులేస్తూ ఆరాటంగా పాల్గొన్న ఆయన, "అమ్మవారి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ బోనాల కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, అందే మోహన్ ముదిరాజ్,వై. గిరియాదవ్, అనసూయమ్మ ,నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 19 (మంగళవారం):**
మందమర్రి స్థానిక ఫోటో భవన్‌లో మంచిర్యాల జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిం చిన అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పసుల వెంకట స్వామి గారు ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడి జెండాను ఎగుర వేశారు. అనంతరం సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి, వేడుకలు కొనసా గించారు. ఈ సందర్భంగా సింగరేణి ఉన్నత పాఠశాల మనోవికాస పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్లు వైద్య రవి, సోమ బాలాజీ, కల్లాటి రాజు, జయశంకర్ గారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎం.వి. సత్యనారాయణ, జాడి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు



నక్క పవన్, లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి, ఆర్. సుజిత్, తాళ్లపల్లి రమేష్, కార్యదర్శులు పసుల రవి, పగిడి రాజలింగు, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, బన్నీ శివ, కార్యనిర్వాహక కార్యదర్శి జూపక సాది, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సభ్యులైన సిహెచ్. రవి, మేడి అభిలాష్, ఇమాక్స్ ప్రసాద్, బుజ్జి హరి, భారత్, వరుణ్ తదితరులు హాజరయ్యారు.

## రేజాంగుల రజ్ కలశయాత్ర



**మంచిర్యాలజిల్లా, నేటిప్రభాతసూర్య. ఆగష్టు.19: మందమర్రి :**
అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ సారధ్యంలో రేజాంగుల రజ్ కలశయాత్ర ఈరోజు మందమర్రి పట్టణానికి చేరుకుంది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 1962 భారత్ –చైనా యుద్ధంలో 3,000 మంది చైనా సైనికులను ఎదుర్కొని, 1,400 మందిని మట్టుబెట్టి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల స్ఫూర్తితో యాదవ్ రెజిమెంట్ స్థాపన కోసం ఈ కలశయాత్ర బీహార్ నుండి ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటికే 122 రోజులుగా కొనసాగుతున్న ఈ యాత్ర 28 రాష్ట్రాలు దాటి ఈరోజు మంచిర్యాల జిల్లా చేరుకుని, అనంతరం మహారాష్ట్రకు అందజేయబడనుందని పేర్కొన్నారు.ఉదయం 10 గంటలకు ఇందు గార్డెన్ నుండి సోమగూడెం టోల్‌గేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, యాదవ సంఘ సభ్యులు దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు. యాదవుల శౌర్యానికి నివాళులర్పిస్తూ, నవంబర్ 19న ఢిల్లీలో కలశయాత్ర



ముగింపు ఘట్టంగా మహాసభను భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నరేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఆర్.లక్ష్మణ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ యశ్వంత్ రాజ్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఆర్మీ అధికారి కిరణ్‌కుమార్ యాదవ్, జాతీయ కో–కన్వీనర్ సంతపుష్ప యాదవ్, స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ బండి సదానంద యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకపోయిందన్న కాంగ్రెస్ సన్నాసులు వచ్చి చూడండి: డాక్టర్ రాజారమేష్



**మంచిర్యాల జిల్లా.నేటిప్రభాతసూర్య.ఆగష్టు. 19:**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు మన తెలంగాణ బాపు కేసీఆర్ గారు మన వాటా నీళ్లు మనకు కావాలని ఒక్క గొప్ప ఆలోచనతో ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లెవెల్ స్టోరేజ్ కాలేశ్వరం ప్రాజెక్ట్ ను కడితే, కేవలం ఓట్ల కోసం కేసీఆర్ గారిని బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని ఒక దురాలోచన తో కాలేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని, లక్ష కోట్ల అవినీతి జరిగిందని గల్లీ నుండి ఢిల్లీ పెద్దల దాకా కాంగ్రెస్ నాయకులు అవగాహన రాహిత్యంగా అబద్ధాలు చెబుతూ ఓట్లు దండుకొని ఆ అబద్దాలని నిజం చేయాలనే దురుద్దేశంతో కుంగిన రెండు ఫిల్లర్స్ కు మరమ్మతులు చేయకుండా, రైతుల ఆత్మహత్యలకు కారణమైన ఈ సోయిలేని కాంగ్రెస్ సన్నాసులను తీసుకొచ్చి కాలేశ్వరం ప్రాజెక్ట్ యొక్క మూడు బ్యారేజ్ లను చూపిస్తే తప్ప ప్రాజెక్ట్ గొప్పతనం, కేసీఆర్ గారి గొప్పతనం అర్థం కాదని డాక్టర్ రాజా రమేష్ అన్నారు.ఈ రోజు చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండల నాయకులతో కలిసి సుందిల్ల బ్యారేజ్ ను సందర్శించిన చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క మూడు బ్యారేజీలు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, పంపు హౌజ్ లు, సొరంగాలు అన్ని బాగానే ఉన్నాయని కేవలం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పై తప్పుడు ఆరోపణలు చేయడం మానేసి వెంటనే కుంగిన రెండు ఫిల్లర్స్ కు మరమత్తులు చేయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
అటు సాగు నీరుకు ఇటు తాగు నీరుకు సమైక్య రాష్ట్రంలో మన తెలంగాణ ప్రజలు ఎంత కష్టపడ్డారో మళ్ళీ ఈ స్కాంగ్రెస్ పరిపాలనలో, చంద్రబాబు శిష్యుడు ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి పరిపాలనలో అరిగోస పడుతున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదని విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రిక్కుల మధుకర్ రెడ్డి,అరవింద్ రావు,మేడి తిరుపతి, ఆర్నె సమ్మయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లారీని ఢీ కొట్టిన డీసీఎం

### ఇద్దరు దుర్మరణం మరో నలుగురికి తీవ్ర గాయాలు





**చింతపల్లి –నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 19)**
రోడ్డుపైన నిలిపి ఉన్న లారీని వెనక నుండి డీసీఎం వాహనం ఢీకొట్టగా ఇద్దరు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం పోలేపల్లి రామనగర్ గ్రామ శివారులో వనం మైసమ్మ గుడి వద్ద హైదరాబాద్ హైవేపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఫిర్యాదుదారు అబ్దుల్ మహమ్మద్ ఖురేషి32 ఏళ్ళు, గొర్రెల వ్యాపారం, నివాసం కల్వకుర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తండ్రి అబ్దుల్ ఖాదర్ ఖురేషి 65 అతని స్నేహితుడు మహ మ్మద్ ఖాజా మోహినుద్దీన్ 56, లు కలిసి హైదరాబాద్ వెళ్లడం కొరకు కొండమల్లేపల్లికి వచ్చి అక్కడే ఉన్న తమ పరిచయస్తులు షేక్ హుస్సేన్, షేక్ నజీర్, మొహమ్మద్ కలీమ్, షేక్ వాజిద్ లతో కలిసి టీఎస్12 యుసి5095 నెంబరు కలిగిన డీసీఎం వాహనంలో హైదరాబాద్ వైపు బయలుదేరారు. తేదీ: 19-08-2025 తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో డీసీఎం వాహనం వాహనం వనమైసమ్మ ఆలయం సమీపంలోని హైవేపైకి చేరగా ఒక లారీ నంబర్ టి ఎస్ 07 యు ఎఫ్ 5903 ను రోడ్డు మీద ఎలాంటి హెచ్చరిక లైట్లు లేకుండా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉంచడంతో డిసిఎం వాహనం ఆ లారీని వెనుకనుండి బలంగా ఢీకొంది. ఈ ప్రమా దంలో అబ్దుల్ ఖాదర్ ఖురేషి, మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించే మార్గంలోనే మృతి చెందారు. అంతేకాక, డీసీఎంలో ఉన్న మరో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## సురభి గ్రాండ్ పన్నీరు కర్రీలో బొద్దింక ప్రత్యక్షం



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 19:**
కేంద్రంలోని సురభి గ్రాండ్ రెస్టారెంట్‌లో పన్నీర్ కర్రీలో బొద్దింక కలకలం రేపింది. బెల్లంపల్లికి చెందిన ఇద్దరు దంపతులు సురభి గ్రాండ్ హోటల్ లో పన్నీర్ కర్రీ, రోటీ ఆర్డర్ చేసి తింటుండగా అందులో బొద్దింక కనపడింది. దీంతో బాధిత దంపతులు హోటల్ సిబ్బందిని ప్రశ్నిస్తే బొద్దింక వస్తే మేము ఏం చేస్తాం, బొద్దింక వల్ల ఏమి కాదంటూ హోటల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము రెండు నెలల క్రితం ఇదే రెస్టారెంట్ కి వస్తే ఇదేవిధంగా జరిగిందని అప్పుడు మొదటిసారి కదా అని ఊరుకున్నట్లు తెలిపారు. మళ్ళీ రెండు నెలల తర్వాత వస్తే పన్నీర్ కర్రీలో బొద్దింక ప్రత్యక్షం అయిందన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రెస్టారెంట్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.



## మందమర్రి పట్టణంలో మిస్సింగ్ వ్యక్తులు కనుగొనబడ్డారు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 19:**
మందమర్రి పట్టణానికి చెందిన కీర్తి శ్రావణి (వయసు 34 సంవత్సరాలు), తండ్రి: రాజయ్య, మరియు ఆమె కుమారుడు అనిరుద్ (వయసు 08 సంవత్సరాలు), నివాసం: డి –686, 2వ జోన్, చిన్న మజీద్ ఏరియా, మందమర్రి మార్కెట్ ం నిన్నటి రోజు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ రోజు వారిద్దరినీ సురక్షితంగా కనుగొని, మందమర్రి పోలీస్ స్టేషన్ లో వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల తక్షణ చర్యతో కుటుంబ సభ్యులు ఉపశమనం పొందారు.

## మానవత్వం మర్చిపోతున్న మనిషి...

### తన ఇంట్లో శవం ఉండొద్దని బలవంతంగా పంపించిన యజమాని

నేటి ప్రభాత సూర్య: మేడిపల్లి(ఆగస్టు 19 మంగళవారం)
చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీ (రోడ్ నెం.4)లో చోటుచేసుకున్న ఒక ఘటన స్థానికులను కలచివేసింది. బూమేష్ అనే వ్యక్తి తన కుటుంబంతో గత కొన్ని సంవత్సరాలుగా అద్దె ఇల్లు (ఇండిపెండెంట్ హౌస్)లో నివాసం ఉంటున్నారు. అనారోగ్యంతో ఆయన తల్లి ఈ రోజు ఉదయం మృతి చెందారు.కానీ ఈ విషాద సమయంలో ఇల్లు యజమాని రాజేష్ మానవత్వాన్ని పక్కన పెట్టి, మృతదేహాన్ని ఇంటి వద్ద ఉంచుకోవద్దని, సంబంధించిన కార్యక్రమాలు (దహన సంస్కార ఏర్పాట్లు) ఇంటి పరిసరాలలో చేయకూడదని గట్టిగా చెప్పినట్లు సమాచారం. దాంతో పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబం మరింత ఇబ్బందులకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్థానికుల స్పందన:**
ప్రజలు, పొరుగువారు ఈ ఘటనను ఖండిస్తూ, "శవానికి కూడా ఇల్లు చోటు ఇవ్వకపోవడం ఘోరం" అని మండిపడుతున్నారు. కుటుంబం మృతదేహాన్ని ఇంటికి తెచ్చుకుని ఆచారాలు చేయాలని ప్రయత్నించగా, యజమాని తీవ్రంగా ఆపివేయడమే కాక వెంటనే తరలించాలని ఒత్తిడి తెచ్చాడని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సహకారం కోసం పిలుపు:**
ఈ సంఘటనపై పోలీసులు, ప్రజాప్రతినిధులు, మానవహక్కుల సంఘాలు జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. మానవత విలువలను రక్షించే దిశలో అధికారుల తక్షణ చర్య అవసరమని వారు ఆవశ్యకతను వ్యక్తం చేశారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ విడుదల



యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 19):.
రంగారెడ్డి జిల్లా , మంచాల మండలంలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మహా ధర్నా వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. మంగళవారం మంచాల మండలంలోని లోయ పల్లి ప్రభుత్వ పాఠశాల లో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ -1 తేదీన, జరిగే సిపిఎస్ రద్దు మహా ధర్నాను జయప్రదం చేయాలని పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు మొగిలి వెంకటేష్, శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనగారి కృష్ణారెడ్డి, మహమ్మద్ జావిద్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తుంటే, ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, సురేందర్ రెడ్డి ,భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలవాగు ఉధృతికి తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది

### ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం"



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య.కోటపల్లి. ఆగష్టు. 19:
మండలం అక్కపెల్లి గ్రామ సమీపంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో పాలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన మంగళవారం ఉదయం ప్రవాహానికి కొట్టుకుపోవడంతో రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది.ఈ ఘటనతో అక్కపెల్లి, జల్లారంపల్లి, దుబ్బాపూర్, రామపూర్ వంటి పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర సేవలు పొందడానికి వెళ్లాల్సిన రోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చినప్పుడల్లా ఇలాగే వంతెన కొట్టుకుపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తాత్కాలిక వంతెనలకంటే శాశ్వత వంతెన నిర్మాణమే సరైన పరిష్కారమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించి శాశ్వత వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## షాద్‌నగర్ మెయిన్ రోడ్ విస్తరణపై అధికారుల పరిశీలన



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 19):
షాద్‌నగర్ పట్టణంలో రవాణా సౌకర్యాల మెరుగుదల, భవిష్యత్ నగర అభివృద్ధి దృష్ట్యా మెయిన్ రోడ్ విస్తరణకు సంబంధించిన చర్యలు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సునీత , హెచ్‌ఎండిఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు.ప్రజల సౌకర్యార్థం, రహదారి రద్దీ నివారణ కోసం ఈ విస్తరణ పనులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, రోడ్డు విస్తరణకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ రోడ్ విస్తరణ ద్వారా పట్టణానికి సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వచ్చి, వాణిజ్య కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చాలి



- పెరుమండ్ల అంజయ్య డిమాండ్
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేత
- సమస్య పరిష్కారం వెంటనే పరిష్కరించాలి
- లేనియెడలో యాచారం ఎంపీడీవో ముందు ధర్నా

యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 19):
మండల పరిధిలో నంది వనపర్తి గ్రామపంచాయతీ పరిధిలో కొమ్మోని బాయ్ ( బర్ల శివయ్య నగర్ లో) మట్టి రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని సిపిఎం గ్రామ శాఖ ఎం జంగయ్య ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల సేపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. నందు వనపర్తి గ్రామానికి సుమారు 3 కిలోమీటర్లు వాహనాలు, మోటార్ సైకిల్ పై ప్రయాణం చేయాలన్న , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఇంతకుముందు గ్రామ స్తులు అధికారుల ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం బాధాకరమన్నారు. గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ కు వినతి పత్రం సిపిఎం నాయకులు అందించారు. సెక్రటరీ ద్వారా స్పెషల్ ఆఫీసర్ డి ఈ తో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే రోడ్డుపై మనపత్తులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బురదమయంగా ఉన్న రోడ్డును మట్టి మొరంతో రోడ్డు బాగు చేస్తామన్నారు. అధికారులు మాట నిలబెట్టుకోవాలని సిపిఎం నేతలు నిలదీశారు. లేనియెడల యాచారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని అధికారులకు హెచ్చరించారు. వృద్ధులకు పింఛన్లు, రేషన్ సరుకులు కొమ్మును బాయ్ గ్రామంలోని అధికారులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ,సత్యం, శ్రీశైలం, సత్యనారాయణ, జంగయ్య, పె ద్దులు, ఐలయ్య, యాదగిరి, శాంతి, హైమావతి, మంజుల, లీలమ్మ, పద్మ, సుశీల, పార్వతమ్మ, అలివేలు, మంజుల ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో ఛైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న కవి రాంచందర్ జీ







ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 19)
హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవం సందర్భంగా, రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం, శ్రీనిలయ టౌన్‌షిప్, బడంగ్‌పేట్‌కు చెందిన ఉపాధ్యాయులు, కవి మల్లెకేడి రాంచందర్ జీ ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ గౌరవాన్ని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ సమక్షంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం చేతులమీదుగా అందుకోవడం విశేషం. "మహాశ్వేతాదేవి కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ" అనే అంశంపై పరిశోధన చేసి, డాక్టర్ కె. చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో చేసిన కృషికి గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం జూన్ 2024లో డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ సందర్భంలో డాక్టర్ బి. రాజరత్నం, ప్రొఫెసర్ సి. కాసిం, డాక్టర్ చావ్వా వెంకట రెడ్డి, డాక్టర్ సిల్మా నాయక్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ అంబటి భాను, డాక్టర్ రాయిపర్తి శ్రీనివాస్, డాక్టర్ సుజాత తదితరులు మరియు బంధుమిత్రులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. తన పరిశోధనలో సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ రాంచందర్ జీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాదేవ్ పూర్ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయించండి

### యువ నాయకుడు భాగాళ్ల నరసింహ ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించిన బాగాళ్ల నర్సింహా

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ఇంచార్జ్ (ఆగస్టు 19):
విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని గ్రామ యువ నాయకుడు బాగళ్ల నరసింహ్మ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బాగళ్ల నరసింహ కలుసుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడిలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడను నిర్మించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విడతలో ప్రహరీ గోడల నిర్మాణాలను కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం యువ నాయకుడు నరసింహ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు, అంగన్వాడికి ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

## ఘనంగా కొండ్రు ఉదయ్ తేజ్ జన్మదిన వేడుకలు





యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 19):
మండల పరిధిలో తక్కలపల్లి తండా సమీపంలో సాగర్ హైవే రోడ్డులో సెయింట్ గ్రో గిరియస్ పబ్లిక్ స్కూల్‌లో కొండ్రు ఉదయ్ తేజ్ 3వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనంతరం.. నర్సరీ చదువుతున్న కొండ్రు ఉదయ్ తేజ్ అనే విద్యార్థి తన జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సమక్షంలో ప్రిన్సిపల్ ఆంటోనీ తన విద్యార్థితో కేక్ కట్ చేసి , తినిపించి , బాగా చదువుకోవాలని ఆశీర్వదించారు. తన తోటి విద్యార్థులకు, చాక్లెట్లు, కేకు, బిస్కెట్లు పంచారు. ప్రిన్సిపల్ ఆంటోనీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్యన మా బాబు జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని తల్లిదండ్రులు కొండ్రు అనురాధ శివ అన్నారు. మా బాబు పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్

యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 19):



బంగాళాఖాతంలో అల్పంపీడనం కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు యాచారం మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా విలేకరులతో మాటాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల వల్ల కురుస్తున్న వర్షాలకు, చల్లటి గాలులకు, తెల్లవారుజామున పొలాల్లోకి వెళ్లే రైతులు, కూలి పని చేసే మహిళలు, పసిపిల్లలకు జ్వరం, దగ్గు, జలుబు రాకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఒకవేళ అనారోగ్యమైన సమస్యలు వచ్చినచో వెంటనే వైద్యులను సంప్రదించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆకుల మైలారం వ్యక్తి



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య,జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 19)
విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బి. సుదర్శన్ రెడ్డి ఎంపికైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకులమైలారంలో 1946 జులై 8న ఓ సాధారణ రైతు కుటుంబంలో ఆయన జన్మించారు. 1971లో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. ప్లీడర్‌గా పని చేసిన ఆయన 1990లో ఓయూ లీగల్ అడ్వైజర్‌గా ఉన్నారు. తమ గ్రామస్థుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక కావడంపై ఆకులమైలారం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రు.26000లు చెల్లించాలి

### గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మంచాల మండల మహా సభలో నూతన కమిటీ ఎన్నిక. సిఐటియూ

మంచాల- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 19)



గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రు.26000 లు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మంచాల మండల మహా సభ మంచాల మండల కేంద్రంలో మంగళవారం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చే తక్కువ వేతనాలు కూడా సరిగా నెలనెలా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా నెలనెలా వేతనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఉన్న ఇతర సమస్యలు గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి నియమించాలని అర్హత కలిగిన సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని చెప్పారు. జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని పాత కేటగిరీల వారీగా యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

వీధి నిర్వహనలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. 2011 జనాభా ప్రకారం కాకుండా అవసరం ప్రతిపాదిక కార్మికులను తీసుకోవాలనీ చూసించారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలి గ్రామపంచాయతీ సిబ్బందికి పి ఎఫ్, ఈ ఎస్ ఐ ప్రమాద బీమా గ్రాంటు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని, దాన సంస్కరణకు 10000 కాకుండా కనీసం 20000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సి ఐ టీ యు నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా డి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జపాల జంగయ్య, కోశాధికారిగా ఏర్పుల రవి, ఉపాధ్యక్షులుగా మాధవి,శంకరయ్య,కుమార్, శాలమ్మ ,రోషమ్మ, లక్ష్మీబాయి, నర్సమ్మ,అంజయ్య,వెంకటయ్య,అర్జున్ కార్యదర్శులుగా కృష్ణ, బాలమాని,సురేష్,యాదయ్య, అండాలు లతోపాటు 25 మంది తో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగయ్య, కుమార్, పెంటయ్య, నర్సమ్మ, లక్ష్మీబాయి, అండాలు,కార్మికులు పాల్గొన్నారు.



